


## నేటి నుండి ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 27 మార్చి, 2024 | పేజీలు : 05


# కమలాపూర్‌లో దారుణం
# భూ తగాదాలతో ఇద్దరు మహిళలు మృతి

**ప్రజాపక్షం/ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామంలో భూ తగాదాలతో ఇద్దరు మహిళలు మృతి చెందిన సంఘటన మంగళ వారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పులి గంగన్న, పులి లక్ష్మయ్యల మధ్య గత కొంతకాలం నుండి భూ తాగాధాలు కొనసాగుతున్నాయి. కాగా పులి గంగన్న భార్య పులి రేనా (40) మంగళవారం తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. దాంతో తన భార్య ఆత్మహత్యకు పులి లసయ్య భార్య పద్మ నే క కారణమని భావించిన రేనా భర్త గంగన్న అవేశంతో పద్మ ఇంటికి వెళ్ళాడు. ఇంట్లో ఉన్న పద్మ పై ఉలితో



దాడి చేయగా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పోలీ సులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.




## ధాన్యం కోనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

# ఎస్ఎంసి చైర్మన్‌ల తొలగింపు

## టీచర్లకు చెక్ పవర్‌తో పాఠశాలలకు మరింత గడ్డు కాలం

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఎస్ఎంసి చైర్మన్‌లను రద్దుచేసి,పాఠశాల ప్రధానో పాధ్యాయుడు,సీనియర్ ఉపాధ్యాయులకు చెక్ పవర్ ఇవ్వడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి, ప్రభుత్వం ఉపాధ్యాయులకు అనుకూలంగా వ్యవహరించడం వల్ల ప్రభుత్వ పాఠశాలలు మరింత మరుగున పడే అవకాశాలు, రియల్ ఎస్టేట్ దందాలు, చిట్టీలు నిర్వహిస్తూ, పాఠశాల లకు డుమ్మా కొడుతూ సరిగా హాజరు కావడం తేదని విమ ర్శలు లేకపోలేదు.ఇలాంటి పరిస్థితులలో ఎస్ ఎంసి కమిటీ సభ్యులు, టీసర్ల బృందం కలిసి సమన్వయం చేసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరాలంటే ఎస్ఎంసి కమిటీ సభ్యులు,టీసర్ల బృందం కలిసి సమన్వయం చేసి ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు సమయపాలన పాటి స్తున్నారా..లేరా..నిఘా పెట్టే కమిటీలు లేకపోవడం పట్ల విద్యార్థులకు ఏలా బోధిస్తున్నారో ఏం చేస్తున్నారో తెలుసు కునే పరిస్థితి లేకుండా పోతుంది. ఉపాధ్యాయ సంఘాలకు తలగ్గి కమిటీలు రద్దు చేయడం పట్ల ప్రభుత్వం పై విమ ర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో ఎస్ ఎంసి కమిటీలు ఏర్పాటు చేసి పాఠశాలలో ముందుకు తీసు కెళ్ళేందుకు ప్రభుత్వం కృషి చేయాల్సింది పోయి ఉన్న వాటిని రద్దుచేసి మరింత విద్యను వెనుకబాటు ,చేసేందుకే ప్రయత్నం జరుగుతుందా అని పలువురు అంటు న్నారు.ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సరైన విద్య బోధన చేయట్లేదని విద్యార్థులను కూడా ప్రభుత్వ పాఠశాలకు చేర్చడం లేదని విమర్శలు ఉన్నాయి. గత ప్రభుత్వం ఆంగ్ల బోధన తెచ్చినప్పటికీ కూడా ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులు లేక ప్రభుత్వ పాటశాలకు వచ్చే విద్యార్థులందరూ ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న సంద ర్భాలు,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రభుత్వ విద్య లోని సమస్యలను పరిష్కరం చేసి ప్రభుత్వ పాఠశాలను కార్పోరేట్ స్థాయికి తీసుకెళ్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు నీటి మాటలుగా మిగిలిపోయే పరిస్థితి. ఎస్ ఎంసి కమిటీ చైర్మన్‌లు ఉండగానే ఉపాధ్యాయులు ఆ బిల్లు ఈబిల్లు పేరుతో నిధులు కాజేసేవారని,విద్యార్థులకు వచ్చిన డ్రెస్సుల బిల్లు కూడా విద్యార్థులకు ఇవ్వలేదని విమర్శలు ఉన్నాయి. మధ్యాహ్న భోజనం లో విద్యార్థులకు ఉపాధ్యా యులకు వేరువేరు వంటలు చేయించుకునే వారిని, మధ్యా హ్నభోజనంలో నాణ్యతలేని వంటకాలు చేసి విద్యార్థుల కు శాపంగా మారిన పాఠశాలలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని ఎస్ఎంసి కమిటీలు ఏర్పా చేసి ప్రభుత్వ పాఠశాలకు పూర్వవైభవం తీసుకోవా ల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# సాధారణ ప్రసవాలపై దృష్టి సారించాలి



జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలని, ముఖ్యంగా నార్మల్ డెలివరీలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం రామ డుగు మండలం గుండి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సంధర్బంగా ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పరిశీ లించారు. ఈ సందర్బంగా ఆరోగ్య మహిళా కార్యక్ర మాన్ని పరిశీలించారు. ఎంత మంది మహిళలు హాస్పి టల్‌కు వస్తున్నారు? మందులు అందుబాటులో ఉన్నాయా? సేవలందిస్తున్న తీరుతో పాటు తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖా నల్లో సకల వసతులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో ఎక్కువగా సాధా రణ ప్రసవాలు జరిగేలా చూడాలని సూచించారు. గర్బిణీలకు పోషకాహారం తీసుకునే విధానంపై అవ గాహన కల్పించాలని పేర్కొన్నారు. రక్తహీనత నివార ణకు మహిళలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొ న్నారు. గర్బిణులకు యోగా హెల్త్ డైట్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. స్టాఫ్ నర్స్, ఎంఎల్ హెచ్‌పి డాక్టర్లను భర్తీ చేసి వైద్య సేవలకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశిం చారు. ఈ సంధర్బంగా ఆపరేషన్ థియేటర్ గది, ఇన్‌పేషెంట్ గది, ఫార్మసీని

తరువాయి 4లో

## పోలింగ్ సిబ్బంది
# మొదటి ర్యాండమైజేషన్ పూర్తి



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** జిల్లాలో జరిగే పార్ల మెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలె క్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద పల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధి క్రింద పెద్దపెల్లి జిల్లాలో పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలు, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరి ధిలో 260 పోలింగ్ కేంద్రాలు, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 160 పోలింగ్ కేంద్రాలు, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ధర్మారంకు సంబంధించి 53 పోలింగ్ కేంద్రాలు మొత్తం 763 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని , వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధి కారి, ఓపిఓ లను కేటాయించడం జరుగుతుందని, ఎన్ని కల కమీషన్ మార్గదర్శకాలు ప్రకారం 20 శాతం అద నంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని,పెద్ద పల్లి జిల్లాలో మొత్తం 916 మంది ప్రిసైడింగ్ అధికా రులు, 916 మంది సహాయక ప్రిసైడింగ్ అధికారులు, 1832 మంది ఓపిఓలకు సంబంధించి పారదర్శకంగా ఎన్.ఐ.సి హైదరాబాద్ రూపోందించిన సాఫ్ట్ వేర్ విని యోగిస్తూ ఆన్ లైన్ మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ బి.గంగయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, ఈడిఎం కవిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డోనికుంట సుందరీకరణకు మున్సిపల్ పాలకవర్గం కంకణం

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మున్సిపాలిటీలో మార్కెట్ యార్డ్ వెనకాల ఉన్న బొడ్డోని కుంటను సందరికేరించేందుకు,నూతనంగా ఏర్పాటైన మున్సిపల్ పాలకవర్గం కంకణం కట్టుకున్నట్లు కనిపిస్తోంది. ఇందుకోసం చైర్మన్,వైస్ చైర్మన్ రాజుర సత్యం,కావాలి సంతోష్ ఖానాపూర్ ఎంఎల్ఏ వెడ్మబొజ్జు దృష్టికి తీసుకువెళ్ళి ఆ ప్రాంత ప్రజల అభీష్ట మేరకు,కుంట సుందరీకరించేందుకు అధికారులతో చర్చిస్తున్నారు. కాగా రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలో అక్కడి వసతుల నేపథ్యంలో,ఒక మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటు చేయడం దరిమిలా,ఖానాపూర్ మున్సిపాలిటీలో కూడా,గత కొంతకాలంగా ఈ డిమాండ్ వినిపిస్తూ వస్తుంది.ఈ నేపథ్యంలో, గత ప్రభుత్వం కొంత బడ్జెట్ కేటాయించి. ఈ కుంట పైన మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటు చేసేందుకు చర్చలు కూడా జరిగాయి.ప్రస్తుతం ప్రభుత్వం



మారినందున ఈ ప్రజల డిమాండ్ నెరవేర్చాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారు. కాగా గత కొన్ని రోజులుగా,ఈ ప్రాంత ప్రజలు,మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రం అందించగా,కొత్తగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ మొదటి ప్రాధాన్యతగా కుంట సుందరీకరణ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కనిపిస్తోంది.।? ఖానాపూర్‌లో మినీ ట్యాంక్ బాండ్ కావాలన్న డిమాండ్ ప్రజల చిరకాల వాంచ కాగా,పట్టణంలో ఆహ్లాద వాతావరణం కొరకు ఎక్కడ స్థలాలు లేనందున,ఈ కుంటను ప్రజావసరాల నిమిత్తం మినీ ట్యాంక్బండ్ చేయాలని గత కొంతకాలంగా ప్రజల డిమాండ్ జోరుగా వినిపిస్తోంది. ఈ కొరత తీరితే ప్రజలకు మరొక సేద తీరే ప్రాంతం అందుబాటులోకి వచ్చినట్లు అవుతుందని, పలువురు భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో స్థానిక చైర్మన్,తహసిల్దార్, కమిషనర్,ఎంపీడీవో లను వెంటబెట్టుకొని,తగు చర్యలు తీసుకోవడం అభినందనీయమని పలువురు అంటున్నారు.కాగా గత కొంతకాలంగా ఈ కుంటలో చెత్తాచెదారం పడవేయడంతో,మురికి నీరు ప్రోగై,దుర్గంధం వెదజల్లుతుందని దీంతో ఈ ప్రాంత వాసులు,దోమలు,పందుల బెడదతో సతమతమవుతున్నామని,ఫిర్యాదు చేయడం విశేషం.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు కేటాయించడంతో,ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నారు.

## కాంగ్రెస్ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి

### మాజీ ఎంఎల్ఎ నారాయణరావు పటేల్



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మండల పుస్పూర్ గ్రామం సేవాలల్ తాండా నుండి ఆడే సాయినాథ్ ఆధ్వర్యంలో ముధోల్ మాజీ శాసన సభ్యులు నారాయణరావు పటిల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగామాజీ శాసనసభ్యులు నారాయణ పటేల్ ,మండల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 6 గ్యారంటీలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు సిలిండర,ఉచిత కరెంటు ప్రజలకు అందివ్వడం జరిగిందని.నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమ సుధీర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఫిట్ కమిటీ పరిచయ కార్యక్రమం



**ప్రజాపక్షం /రామగిరి :** రామగుండం అర్జీ త్రీ లోని ఓసిపి2 ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన ఫిట్ కమిటీ ని అధికారులకు పరిచయ కార్యక్రమం మంగళ వారం ఏర్పాటు చేశారు. అధికారులకు నూతన ఫిట్ సెక్రటరీ కే.ఎన్. చారీ,రామిండ్ల మనోహర్ ను మరియు నూతన ఫిట్ కమిటీ ని ప్రాజెక్ట్ ఆఫీసర్ కుర్మా రాజేందర్ కు ,ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు ఓసిపి2 మేనేజర్ రామ రావు ,సేఫ్టీ అధికారి అసిఫ్ లకు పరిచయం చేయడం జరిగింది. అంతరం కోట రవీందర్ మాట్లాడుతూ ఓసిపి2 ఫిట్ కమిటీ ఎల్లప్పుడూ కార్మికులకు అన్ని విధాలుగా సహాయం చేస్తూ కార్మికులకు అన్ని విధాలుగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చాలని మీ కొత్త కమిటీకి అధికారులు సహకరించాలని ఆయన అన్నారు. అనంతరం ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజేందర్ మాట్లాడుతూ మీరు కార్మికులకు అధికారులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ మన మైన్ నుఅన్ని విధాలుగా ముందుకు తీసుకు వెళ్లాలని సూచించి కొత్త కమిటీని అభినందించారు.ఈ కార్యక్రమం లో ఆర్జి3 ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి , బ్రాంచ్ సెక్రటరీలు సత్రం సమ్మయ్య, సందల కుమారస్వామి, ఫిట్ సెక్రటరీలు కే ఎన్. చారీ, రామిండ్ల మనోహర్ ,బుద్ధ సదానందం,ఎలంకి రామారావు,మండల రమేష్, ఒడేటి చంద్రశేఖర్, దుండె రాజేందర్, బత్తుల రమేష్, వెంకటేశ్వర్లు,ఉయ్యాల కుమారస్వామి, రాళ్ల బండి రవీందర్, మద్ది రాజ కుమార్, నరేష్, కనకయ్య, నికేష్ రెడ్డి, పోరనెలతి రుపతిరెడ్డి, బండ సమ్మయ్య, అబ్దుల్ ఖాసిం, చందన, శాంతి ప్రియ, పాల్గొన్నారు.

## నేడు రామాలయ నిర్మాణానికి భూమి పూజ

**ప్రజాపక్షం/రుద్రంగి :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రుద్రంగి మండల బుధవారం నూతనంగా నిర్మించబోయే సీతారామ ఆలయానికి భూమి పూజ కార్యక్రమాన్ని ఆంజనేయ స్వాములు రుద్రంగి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీపీ గంగం స్వరూప మహేష్, జడ్పిటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, ఎంపీటీసీలు, సర్పంచ్, వార్డు సభ్యుల తో పాటు ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్లు ఆంజనేయ స్వాములు గ్రామ ప్రజలు తెలిపారు. అలాగే గ్రామ ప్రజలు ప్రముఖులు అన్ని కుల సంఘ సభ్యులు మహిళా సంఘ సభ్యులు యువజన సంఘ సభ్యులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరుకావాలని వారు కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను పూర్తిచేయాలి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** యాసంగి 2024 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి అధికారులను ఆదేశించారు. మంగళ వారం సాయంత్రం హైదరాబాద్ నుండి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు,ఎండాకాలం నేపథ్యంలో త్రాగునీటి సౌకర్యాలపై జిల్లా కలెక్టర్లతో ఆమె వీడియా కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలో 203 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ తొలి వారంలో కొనుగోలుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వరి ధాన్యం అక్రమ రవాణా జరగకుండా స్వర్ణ,బెల్ తరోడ,బిద్రేల్లి లలో అంతరాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్,డీ.పీ.వో శ్రీనివాస్,ఆర్.డబ్యూ.ఎస్ డి.ఈ సందీప్, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి నందిత,డీ.ఎం శ్రీకళ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెరువు లేకపోవడం దురదృష్టకరం

**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండల కేంద్రంలోని ఒక్క చెరువు కూడా లేకపోవడం దురదృష్టకరమని గ్రామస్తుల చెబుతున్నారు. గత మూడు నాలుగు ఏళ్ల క్రితం నుండి సర్వేలకు అంకితమైన చెరవు ఇప్పటివరకు కాకపోవడం దురదృష్టకరమని మండల కేంద్రంలోని చెరువులు లేకపోవడం వల్ల పశువులకు గాని మూగజీవులకు గాని నీరు దొరకక పరితపిస్తున్నాయి. వేసవికాలం వచ్చిందంటే బోరుబావిలు ఎండిపోతున్నాయి. అంతేకాకుండా పశువులకు మూగజీవులకు నీటిని తాపడానికి కూడా ఇబ్బందికరంగా మారింది.అదే చెరువులు ఉండి ఉంటే బోర్ బావుల్లో నీళ్లు ఎండిపోయి ఉండేవి కావని అంతేకాకుండా పశువుల



కు, మూగజీవులకు,పక్షులకు నీటి కొరత ఉండేది కాదని,ఇప్పటికైనా చెరువుని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా పై అధికారులు గమనించి చెరువులను ఏర్పాటు చేసినట్లయితే పశువులకు ప్రజలకు,పక్షులకు నీటి ఎద్దడి. ఉండదని ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు చెరువుల నిర్మించాలని కోరుతున్నారు.

## భరోసా కల్పించిన తర్వాతే రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలి

### ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రామగుండం అభివృద్ధి పేరుతో గత కొన్ని దశాబ్దాలుగా ఓల్డ్ అశోక్ ఏరియా, చౌరస్తా, హనుమాన్ నగర్, మేదరి బస్తీ ఏరియాలో సింగరేణి కంపెనీ కి చెందిన క్వార్టర్స్ ను ఆనుకొని చిరు వ్యాపారులకు చెందిన షాపులను ఏకపక్షంగా మున్సిపల్ కార్పొరేషన్ వారికి ఎలాంటి భరోసా ఇవ్వకుండా రోడ్డు వెడల్పులో భాగంగా జేసిబి లతో కూల్చివేతకు పాలుపడడం సరైన విధానం కాదని, ఇది అక్రమమణి, వెంటనే చిరు వ్యాపారులకు భరోసా ఇచ్చిన తర్వాత నే రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఓసిపి 5 పేరుతో జిడికె 5 ఇంక్లైన్‌ను మూసి వేసి సమీప ప్రభావిత ప్రాంతాలైన 5.ఇంక్లయిన్ ఏరియా, విఠల్ నగర్, పరుశురాం నగర్ లలో ఉన్న ప్రజలకు అనేక హామీలిచ్చి వాటిని అమలు చేయలేదని ఆయన అన్నారు . గత ఎమ్మెల్యే చందర్ ఓసిపి రాకుండా అడ్డుకుంటానని చెప్పి ప్రజలకు రోగాలు అంటబెట్టాడని ఆయన అన్నారు. ప్రస్తుత శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం అభివృద్ధి పేరుతో చిరు వ్యాపారులకు చెందిన షాపులను కూలగొట్టిస్తున్నాడని, వారికి ప్రత్యామ్నాయం చూపకుండా షాపులను తొలగించడం సరైంది కాదని ఆయన అన్నారు. ఓల్డ్ అశోక్ ఏరియా లోని షాపులను అర్ధరాత్రి కూలగొట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో చిరు వ్యాపారులకు చెందిన షాపులను ఇతరులకు అక్రమంగా కట్టబెట్టెందుకె సింగరేణి తో గాని, మున్సిపల్ తో సంబంధం లేకుండా అర్ధరాత్రి షాపులను ప్రైవేటు వ్యక్తులు కూలగొట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇంత అన్యాయం జరిగినా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోరా అని ఆయన ప్రశ్నించారు. ఇది దుర్మార్గమైన చర్య అని ఆయన ప్రభుత్వం పై మండి పడ్డారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం అభివృద్ధి పేరుతో ఏక పక్షంగా నిర్ణయాలు తీసుకోకుండా అందరికీ ఆమోద యోగ్యమైన నిర్ణయం చేసెందకు పట్టణ నగర పౌరులతో, మేధావులతో సమావేశం ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. లేదంటే బాధితుల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు.

## కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/కుంటాల :** మండలంలోని అందాకూరు గ్రామనికి చెందిన కట్టుళ్ల మోహన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.సోమవారం 8 గంటల ప్రాంతంలో గుండెపోటుతో మరణీంచడం జరిగింది.మంగళవారం వారి కుటుంబ సభ్యులను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని సంతాపం వ్యక్తం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వా రితో పాటు బిజెపి నిర్మల్ జిల్లా కోశాధికారి సౌదరి లక్ష్యణ్ పటేల్, కుంటాల మండల్ జనరల్ సెక్రెటరీ సిహెచ్ వెంకట్, ప్రశాంత్, మహేష్ రావు, దత్తారి,దిగంబర్, శ్రీను,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షకు 7,716 మంది హాజరు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** 10వ తరగతి భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు 7,716 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మంగళవారం నిర్వహించిన పదవ తరగతి భౌతిక రసాయన శాస్త్రం పరీక్షలో 7,728 మంది విద్యార్థులకు గాను 7,716 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.8 శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 12 పరీక్షా కేంద్రాలు, జిల్లా లెవెల్ అబ్జర్వర్ 3 పరీక్షా కేంద్రాలు, అసిస్టెంట్ కమీషనర్ పరీక్షల విభాగం 3 పరీక్షా కేంద్రాలను, డిఈఓ.3 పరీక్షా కేంద్రాలనుసందర్శించారనీ, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, భౌతిక రసాయన శాస్త్రం పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డి.ఈ.ఓ. మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలం లోని సీతంపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కు టుంబాలను మాజీమంత్రి కొప్పుల ఈశ్వ ర్, పెద్ద పల్లి జెడ్పీ చైర్మ న్ పుట్ట మధు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి మంగళవారం పరమర్శించారు. సీతంపల్లి గ్రామానికి చెందిన లింగం శ్రీనివాస్ గత కొద్ది నెలల క్రితం పక్షవాతానికి గురికాగా వారిని, అలాగే ఆటో బోల్తా పడి గాయాల పాలైన నూనెటి రామయ్యను, గత కొద్దిరోజు ల క్రితం అదే గ్రామానికి చెందిన లింగం పోచయ్య కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట ఎంపీపీ జక్కుల ముత్తయ్య, వైస్ ఎంపీపీ రవీందర్ రావు, సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, తో పాటు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# పచ్చని పల్లెల్లో గుడుంబా మహమ్మారి చిచ్చు

**ప్రజాపక్షం/మల్లాపూర్:** ప్రశాంతంగా ఉన్న పచ్చని పల్లెల్లో గుట్టు చప్పుడు కాకుండా గుడుంబా మహమ్మారి రోజురోజుకు విస్తరిస్తూ నిరుపేద కుటుంబాల్లో చిచ్చు రేపుంది. గోదావరి తీర ప్రాంతాల్లోని ఒకటి రెండు గ్రామాల్లో బట్టీలు ఏర్పాటు చేసుకుని గుడుంబా ను తయారు చేస్తూ మండలంలోని పలు గ్రామాలకు అక్రమంగా ద్విచక్ర వాహనాలపై రవాణా చేస్తూ నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారు. విచ్చలవిడిగా గుడుంబా అమ్మకాలు జరుపుతుండడంతో నిరుపేద కుటుంబాలకు చెందిన వ్యక్తులు దాన్ని కొనుగోలు చేసి సేవిస్తుండడంతో కట్టు బానిసలుగా మారుతున్నారు. గుడుంబా మహమ్మరితో తమ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని సంబంధిత అబ్కారి శాఖ అధికారులు తూతూ మంత్రంగా చర్యలు చేపడుతూ చేతులు దులుపుకోవడంతో అదే అదునుగా భావించిన తయారీదారులు తమ వ్యాపారాన్ని అంచలంచెలుగా విస్తరిస్తున్నారు. పల్లెలో విస్తరిస్తున్న గుడుంబా తయారీదారి నిర్వాహకులపై ఆబ్కారి అధికారులు దృష్టి సారించి అమ్మకాలను అరికట్టాలని బాధితులు కోరుతున్నారు.

# ఆలయం హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మల్లాపూర్ మండలంలోని వెంకట్రావుపేట గోదావరి తీరాన ఉన్న గంగా గౌరీశ్వర ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. కాగా హుండి లెక్కింపు కార్యక్రమంలో 70,950రూ.లు ఆదాయం సమకూరినట్లు కార్యనిర్వాహణ అధికారి ఎం. విక్రమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులు ఆర్. రవికిషన్, వెంకట్రావుపేట దేవాలయ మాజీ చైర్మన్ ఎల్లాల కృష్ణారెడ్డి, నానం రాజారెడ్డి, శ్రీమతి తోట సుజాత శ్రీనివాస్, శ్రీమతి గుగులోతు భూమి రాజేందర్, బాజోజి సత్యానారాయణ, కోమటి రెడ్డి వెంకటరెడ్డి, వేముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లహరి ఎసి బస్సులో ప్రయాణించి 10 శాతం రాయితీ పొందండి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఆర్టీసీ ఎ.డి సజ్జనార్ ఆధ్వర్యములో ఆర్టీసీ దిన దినాభివృద్ధి చెందుతూ ముందుకెళ్తున్న సంగతి తెలిసిందే. ప్రయాణికులకు అనుకూలంగా బస్సు టైప్‌లు మార్చుకుంటూ ప్రైవేట్ బస్సులకు దీటుగా అదునాతన సౌకర్యాలతో హంగులతో ప్రయాణికుల ముందుకు కొత్తబస్సులను ప్రవేశ పెడుతున్నారు. కొన్ని రోజుల క్రిత్తం లహరి ఎసి కోచ్ సీట్ కమ్ సీటర్లను, లహరి నాన్ ఎసి సీటర్ కమ్ స్లీపర్‌లను ప్రవేశ పెట్టడం జరిగింది. అందులో బాగంగా 8 నాన్ ఎసి బస్సులు, 2 ఎసి బస్సులు నిర్మల్ డిపోకు కేటాయించారు.నాన్ ఎసి బస్సులను ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలు, పామూరు, కందుకూరు నడపగా ఎసి బస్సులను శంషాబాద్ ఏర్‌పోర్ట్‌కు నుడుపుతున్నారు. ఏ.సి లహరి బస్సులలో స్లీపర్(బెర్త్) సీట్ బుక్ చేసుకుంటే 10 శాతం రాయితీ కలిపిస్తున్నట్లు డిపో మేనేజర్ ప్రతిమరెడ్డి తెలిపారు.

# క్రీడా పోటీల్లో విద్యార్థులు రాణించాలి

## అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో సైతం రాణించాలని,ఆటల పోటీల యందు ఆసక్తి గల వారు పాల్గొంటూ దేశం గర్వ పడేలా పేరు సాధించాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ రామగుండంలోని ఎం.జి. స్టేడియంలో ఎన్టిపిసి సిఎస్ఆర్ సిడి ఆధ్వర్యంలో 20 జిల్లా ప్రజా పరిషత్ విద్యార్థినీ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన గ్రామీణ ఆటల పోటీలను ఎన్‌టిపిసి (ఆర్&టి) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండుతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలపై ఆసక్తి ఉన్నవారిని ప్రోత్సహించడం వలన అద్భుతమైన ప్రతిభ ప్రదర్శిస్తూ విజయం సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యతో పాటు క్రీడలపై సైతం విద్యార్థులు శ్రద్ధ వహించాలని ప్రతిరోజు కొంత సమయం క్రీడలకు కేటాయిస్తే మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. విద్యార్థుల క్రీడాభివృద్ధికి జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తూ అండగా ఉంటుందని అన్నారు . ఎన్‌టిపిసి (ఆర్&టి) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ ఎన్టిపిసి సిఎస్ఆర్ ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని, ముఖ్యంగా విద్య, వైద్యం, ప్రాథమిక సౌకర్యాల కల్పన, ఒకేషనల్ ట్రైనింగ్, కళలు, నీరు, శానిటేషన్ పై కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. గ్రామీణ క్రీడా పోటీలలో 20 పాఠశాలల నుంచి సుమారు 800 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొంటున్నారని, నిరంతరం వివిధ క్రీడా పోటీలలో పాల్గొనడం వల్ల విద్యార్థులు ఉత్సాహవంతంగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం తహసిల్దార్ కుమార స్వామి, రామగుండం మండల విద్యాశాఖ అధికారి సంపత్ రావు, ఎన్టిపిసి జనరల్ మేనేజర్ ప్రశాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపెల్లి ఎంపి టికెట్ కార్యకర్తకు వచ్చుడో... వరప్రసాద్ సచ్చుడో...



**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ విషయంలో జరిగిన అన్యాయం పై న్యాయ పోరాట దీక్షకు దిగుతానని.. వెంటనే అధిష్టానం ఎంపీ టికెట్ మార్చకపోతే ... ఏప్రిల్ 5న శుక్రవారం పెద్దపల్లి లో ప్రజల సమక్షంలో న్యాయపోరాటం చేయడం జరుగుతుందన్నారు, పెద్దపెల్లి ఎంపీ టికెట్ కార్యకర్తకు వచ్చుడో... వరప్రసాద్ సచ్చుడో జరుగుతుందని యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి ఉట్ల వరప్రసాద్ హెచ్చరించారు. మంగళవారం సుల్తానాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుటుంబ పాలనపై కాంగ్రెస్ ప్రభుత్వం కొట్లాడి తెలంగాణలో అధికారం చేపట్టిన సందర్భంగా, పెద్దపల్లి పార్లమెంటు టికెట్‌ను ఒకే కుటుంబానికి చెందిన నాయకులకు పంపిణీ చేయడం శోచనీయమన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకి వ్యతిరేకంగా మీడియా సమావేశం నిర్వహించారు. పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ తనకు కేటాయించకపోవడంతో ఆవేదనకు గురై తన అనుచరులతో కలిసి మాట్లాడారు, గత 20 సంవత్సరాలుగా తాను పార్టీ కొరకు కష్టపడి పని చేస్తున్న గుర్తింపు ఇవ్వకపోవడం ఏమిటని కాంగ్రెస్ పెద్దలను ప్రశ్నించారు. పార్టీ అధిష్టానం అభ్యర్థిని మార్చకుంటే ఏప్రిల్ 5వ తేదీ నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిరాహార దీక్ష చేస్తానంటూ హెచ్చరించారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం అభ్యర్థిని మార్చాలంటూ విన్నవించారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ఊట్ల రమ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సింగరేణి అధికారికి వినతి పత్రం అందజేత




**ప్రజాపక్షం/యైటింక్లయిన్ కాలనీ :** సింగరేణి కంపెనీలో పనులు చేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు సీఎం పిఎఫ్ బకాయిల లెక్కలను సరిచేసి ఇవ్వాలని కోరుతూ, మంగళవారం సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు రామగుండం రెండవ డివిజన్ యాజమాన్యానికి వినతి పత్రం అందజేశారు. డివిజన్ కార్యాలయానికి వచ్చిన యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ డివిజన్ పర్సనల్ అధికారి వంశీ కలసి వినతి పత్రం అందించారు. డివిజన్ పరిధిలోని వివిధ విభాగాల్లో పనులు చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు 2018 సంవత్సరం నుండి పంపిణీ చేసిన సీఎం పీఎఫ్ (భవిష్యనిధి) బకాయిల లెక్కలు కరెక్ట్ గా లేకపోవడం వల్ల కార్మికులు ఆందోళనలో పడ్డారని పర్సనల్ అధికారికి తెలిపారు. తమ యూనియన్ అనేక మార్లు సీఎం పీఎఫ్ చిటీల్లో తప్పులు దొర్లాయని వినతి పత్రాలు ద్వారా సంబంధిత అధికారులకు విన్నవించగా, తప్ప చేసింది ఏమి లేదని మీరే సీఎం పిఎఫ్ కార్యాలయానికి వెళ్ళి మాట్లాడుకోండి అంటూ దుర్భాగా ప్రవర్తిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇక ఈ మధ్య కాలంలో పంపిణీ చేసిన చీటీల్లో పాత బ్యాలెన్స్ లేకుండా పోయిందని, అవి ఏమైపోయాయని కార్మికులు ఆందోళన చెందుతున్నారని ఆయన వివరించారు. ఇక ఇప్పటికైనా సీఎం పీఎఫ్ లెక్కలు సరిచేసి ఇవ్వాలని, అలాగే మరో రెండు సంవత్సరాల సీఎం పీఎఫ్ చీటీలు పంపిణీ చేయాలని, వాటి లెక్కలు కూడా ఇంతవరకు సీఎం పిఎఫ్ కార్యాలయంకు పంపలేదని, పలితంగా మొత్తం డబ్బుల నుండి రికవరీ అవుతుందో లేదో అనే సందిగ్ధంలో కార్మికులు ఉన్నారని, ఆయన వివరించారు. తక్షణమే సీఎం పిఎఫ్ చిట్టీలు తప్పుడు లెక్కలు సరిచేసి కార్మికులకు పంపిణీ చేయాలని అశోక్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఇక ఆయన వెంట యూనియన్ సభ్యులు తిరుపతి, తదితరులు ఉన్నారు.

# వరికి తెగులు.. రైతుదిగాలు..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** వేసంగిలో మొగిపురుగు ఉద్ధృతంగా వ్యాపిస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఇలాంటి ఘటన ఎల్లారెడ్డిపేట మండలంలో చోటుచేసుకుంటున్నాయి.డిసెంబర్‌లో నాట్లువేసిన పొలాలపై ప్రభావం చూపిస్తుందని అంటున్నారు.వర్షాకాలంలో సీజన్‌తో ప్రభావం పడి దిగుబడులు తగ్గగా ఈసారి అలాంటి పరిస్థితులు నెలకొంటున్నాయని రైతులు చెబుతున్నారు.వ్యవసాయ నివారణ చర్యలపై అగ్రికల్చరల్ అధికారులు రైతులకు పటుమార్లు అవగాహన కల్పిస్తున్న వారి సూచనల మేరకు మందులు పిచాకారి చేసిన పలితం లేదని దిగాలు చెందున్నారు.మోగిపురుగు ఉధృతివలన చేతికి వచ్చిన వరి పంట దిగుబడితగ్గి ఆరుగాలం కష్టపడినా శ్రమంతా వృధా అవుతుందని వ్యవసాయదారులు పేర్కొంటున్నారు.వ్యవసాయంపై పెట్టుబడిన దిగుబడి వచ్చేట్టు లేదని రైతులు గుళ్ళపల్లి లక్ష్మారెడ్డి విలేకరులతో అన్నారు.



రైతులు పద్మారెడ్డి,సిద్దిరెడ్డి,రాజిరెడ్డి,శ్రీపాల్ రెడ్డి, తిరుపతిరెడ్డి, లింగారెడ్డి, దేవరాజు, గోపాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, రమేష్, రాజయ్య. శ్రీనివాస్, హన్మాండ్లు, చంద్రరెడ్డి వాపోయారు. అధికారులు ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలన్నారు.

# దుకాణాల తనిఖీ



**ప్రజాపక్షం/కోరుట్లః** మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు మంగళవారం కోరుట్ల పట్టణంలోని పండ్ల దుకాణాలు, కూరగాయల దుకాణాల, వీధి వ్యాపారులు , కిరణా షాపులు మొదలగు కిరాణా షాపులను తనిఖీ చేసి , సింగిల్ యూస్ ప్లాసిక్ ఉపయోగిస్తున్న వారికి జరిమానాలు విధించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ సింగిల్ యూస్‌ను బహిష్కరించి, పర్యావరణానికి మేలు జరిగే విధంగాసహకరించాలని కోరారు. లేనియెడల భారీ జరిమానాలలు విధించి దుకాణాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరి ఇన్స్‌పెక్టార్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ అంజయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/కోరుట్లః** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ ఆదర్శనగర్‌లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీలక్ష్మి నారాయణస్వామి దేవాలయ పంచాదశ వార్షికోత్సవ పంచావాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ సుదర్శన నారసింహా హవనం నిర్వహించారు. ఈ సందర్భంగా బూరుగు రామస్వామిగౌడ్ సుభద్ర దంపతులు పాల్గొని పూజలు చేశారుజ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

# ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధిః** జగిత్యాల పట్టణ అంగడి బజార్ లోని మున్సిపల్ చైర్ పర్సన్ నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన పద్మశాలి సంఘ సభ్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎంఎల్సీ జీవన్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, జీఆర్ దేశాయి, మాజీ చైర్ పర్సన్ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య, పద్మశాలి సంఘ అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్, కౌన్సిలర్స్ వివిధ హోదాలో ఉన్న నాయకులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదు పకడ్బందీగా చేపట్టాలి

**ప్రజాపక్షం /మల్లాపూర్:** మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో తాసిల్దార్ వీర్ సింగ్ బూత్ లెవెల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. బూత్ సాయి అధికారులు ఓటర్ నమోదు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో శ్రావణి, ఆర్ ఐ సురేష్ బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.



# తాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు

### వీడియా కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** వేసవి కాలం నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలో తాగునీటి సరఫరాకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్‌లు, అడిషినల్ కలెక్టర్లతో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, తాగునీటి సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి సమీక్షించారు. ఈ సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చేపట్టిన చర్యలను వివరించారు. జిల్లాలోని గ్రామాలతో పాటు కరీంనగర్ కార్పోరేషన్, కొత్తపల్లి, చొప్పదండి, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో తాగునీటికి ఎక్కడ ఏ ఇబ్బంది రాకుండా చూస్తున్నామని తెలిపారు. అవసరమున్న చోట ముందస్తు పనులు చేపడుతూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాపై ప్రతి రోజు సమీక్ష నిర్వహిస్తూ పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నామని చెప్పారు. ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ ముందస్తు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడకుండా ప్రత్యేక దృష్టి సారించామని కలెక్టర్ వివరించారు. అవసరమైన చోట బోర్‌వెల్స్ పైప్‌లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు మరమ్మత్తు పనులు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. తాగునీటికి ఇబ్బంది రాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని కలెక్టర్ జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మార్కెటింగ్ అధికారి పద్మావతి, డిపివో రవీందర్, డిఆర్‌డివో శ్రీధర్, డిసిఎస్‌వో గౌరీశంకర్, సివిల్‌సప్లైస్ డిఎం రజనీకాంత్ , వివిధ శాఖల అధికారులు, తదితరులున్నారు.

## వృద్ధాశ్రమం, స్వాధార్ హోం పరిశీలన




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ పట్టణంలోని ప్రభుత్వ వృద్ధుల, వికలాంగుల వసతి గృహంలో జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలకనుగుణంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేష్ ఆశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమంలో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో వైద్య సహాయకురాలు లేకపోవడంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారితో మాట్లాడి వీలైనంత త్వరగా వైద్య సహాయకురాలిని నియమించాలని కోరారు. వృద్ధులతో ఏదైనా వస్తే వార్డెన్‌కు తెలియజేయాలి తప్ప వారి మీదుగా దురుసుగా ప్రవర్తించవద్దని, అలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలోని స్వాధార్ హోంని సందర్శించి బాలికలు చిన్నతనం నుంచి మంచి అలవాట్లను నేర్చుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల యొక్క ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి చెడు మార్గాలను అనుసరించవద్దని, అలాగే భార్యభర్తలు క్షణికావేశానికి లోనై గొడవలు చేసుకుంటూ వెళ్తే పిల్లల బంగారు భవిష్యత్తు పాడవుతుందన్నారు. బాల్యవపై వారిపై ఎటువంటి చెడు ప్రభావం పడకుండా వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని భార్యభర్తలు గొడవలు పడకుండా కలిసిమెలిసి పిల్లలను సక్రమమైన మార్గంలో నిలిపి ఒక మంచి భవిష్యత్తు ఇవ్వాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఎలాంటి న్యాయపరమైన సహాయాన్ని అందించడానికైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్దంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వారికి పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేష్‌తో పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

### సెక్టార్, పోలీస్ ఆఫీసర్స్‌కు శిక్షణలో సిరిసిల్ల ఎఆర్ఒ, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** లోక్ సభ ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని సిరిసిల్ల ఎఆర్ఒ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ఆదేశించారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల ఏఆర్ఓ పరిధిలోని సెక్టార్, పోలీస్ ఆఫీసర్స్ కు మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సిరిసిల్ల ఏఆర్ఓ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మాట్లాడారు. సెక్టార్, పోలీస్ ఆఫీసర్స్ తమ పరిధిలోని పోలింగ్ స్టేషన్లను బిఎల్ఓ లేదా గ్రామ ప్రత్యేక అధికారులతో కలిసి వెంటనే సందర్శించాలని సూచించారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో సౌకర్యాలు పరిశీలించాలని ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలను పరిశీలించాలని తెలిపారు. సంఘ విద్రోహక పనులు చేసే వ్యక్తులు ఉంటే వారి పూర్తి వివరాలు తీసుకోవాలని పేర్కొన్నారు. పోలింగ్ తక్కువ నమోదైన కేంద్రాల వివరాలు తమ వద్ద ఉండాలని తెలిపారు. ఎన్నికలకు ఒక రోజు ముందు, ఎన్నికల రోజు చేపట్టాల్సిన విధులపై సిరిసిల్ల ఆర్డీఓ రమేష్ సెక్టార్ ఆఫీసర్స్‌కు వివరించారు. పోలింగ్ రోజు ఉదయం నిర్వహించే మాక్ పోలింగ్, పోలింగ్ ముగిసిన అనంతరం చేయాల్సిన పనులపై తెలిపారు. అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా, సీవిజిల్, సువిధ, ఇతర ఎన్నికల యాప్ ల వినియోగం పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల డీఎస్పి చంద్రశేఖర్ రెడ్డి, తహసీల్దార్ షరీఫ్ మోహినొద్దిన్, సెక్టోరియల్ మరియు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వాగేశ్వరి డిగ్రీ, పిజి కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్



**ప్రజాపక్షం/కరీంనగర్ :** కరీంనగర్ పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ, పిజి కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ పద్మావతి, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ సరస్వతి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూప, శాతవాహన యూనివర్సిటీ ఫుడ్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జోసెఫ్ రాజు, కళాశాల చైర్మన్ బివిఆర్ గోపాల్ రెడ్డిలు పాల్గొని విధ్యార్థులు తయారు చేసిన ఆహారపధార్థాలను పర్యవేక్షించి రుచి చూసి అభినందించారు. తెలంగాణ వంటకాలను, పోషక విలువల గొప్పతనంపై విధ్యార్థులకు దిశానిర్దేశం చేశారు. సమాజంలో స్త్రీలకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత విలువలను గుర్తించి, వీటన్నింటితో పాటు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. విద్యార్థులు వండిన వంటలను అతిథులు రుచించి ప్రశంసించారు. కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ డాక్టర్ రత్నగోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ సతీష్ గౌడ్, లింగమూర్తి, వెంకట్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ చెన్నమల్ల చైతన్య, ఏఓ నిజామొద్దీన్, ఫుడ్ సైన్స్ లెక్చరర్ అరుణ్ కుమార్, అధ్యాపకు డు వేణు, అధ్యాపక , అధ్యాపకేతన బృందం తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**ప్రజాపక్షం/పెగడపల్లి :** మండలంలోని కీచులాటపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం 92 పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధినివారణ టీకాలు వేశారు. నాలుగు నెలలు పైబడిన పశువులకు టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి దాసరి శ్రీకాంత్ సూచించారు. వెటర్నరీ అసిస్టెంట్ సంతోష్, ఆఫీస్ సబార్డినేట్ వినీత్, గోపాలమిత్ర, రైతులున్నారు.

## సాధారణ ప్రసవాలపై దృష్టి సారించాలి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మందులకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, తహసీల్దార్ భాస్కర్, ఎంపిడివో రాజేశ్వరి, గుండి పిహెచ్‌సి వైద్యాధికారి గ్రీష్మన్య, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**అనుమతులివ్వడంలో జాప్యం చేయవద్దు**

ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు ప్రచారానికి సంబంధించిన ధరఖాస్తు చేసుకున్న వాటికి ఇన్‌టైంలో అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన మొదటి విడత పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోలింగ్ సిబ్బంది కేటాఇయింపుకు సంబంధించిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సువిధ కింద ఎన్నికల ప్రచారం, సభలు, సమావేశాలు, ర్యాలీలు జరుపుకునేందుకు అనుమతి కోసం రాజకీయ పార్టీల నాయకులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తులను ఎప్పటికప్పుడు అధికారులు చెక్ చేసుకోవాలన్నారు. తదుపరి వాటికి సంబంధించిన అనుమతులు వెంట వెంటనే ఇన్‌టైంలో ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కడ జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో పాటు సువిధ కింద రాని వాటికి సంబంధించిన అనుమతులపై సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించాలని తెలిపారు. ఎన్నికల కోడ్‌ను అధికారులందరూ పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. అందరూ అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కోడ్ ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్వో పవన్ కుమార్, సిపిఓ కొమురయ్య, డిపివో రవీందర్, డివివో శివరాములు, ఎస్వో దత్తారెడ్డి, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**ప్రజాపక్షం/కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ పద్మశాలి కు లోన్నత సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు జక్కుల ప్రసాద్ లలి త దంపతులతో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన వాజీద్ లు మంగళవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజు, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్‌గౌడ్, మహిళ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాల మచ్చ కవిత, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడేపు మధు, ఎంబేరి సత్యనారాయణ, మార్గం ప్రతాప్, పోతుగంటి శంకర్‌గౌడ్, తుపాకుల భాజన్న, శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఫీజుల పెంపుతో పేద, నిరుద్యోగ అభ్యర్థులకు అన్యాయం




### బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్

**ప్రజాపక్షం/సిరిసిల్ల :** తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) 2024 ఫీజులను పెంచడం పేద నిరుద్యోగ అభ్యర్థులకు అన్యాయం చేయడమే అని ఫీజులను వెంటనే తగ్గించాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిరిసిల్ల తెలంగాణ భవన్ లో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన టెట్ నోటిఫికేషన్ ఈ నెల 27 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో అప్లికేషన్ ఫీజులు భారీగా పెంచడం తో నిరుద్యోగుల పైన ఫీజు భారం పడుతుందని మండిపడ్డారు. టెట్ పరీక్ష ఫీజు గత ప్రభుత్వంలో 2021 లో 200 రూపాయలు.2022 లో 300 రూపాయలు .గత ఏడాదిలో రెండు పేపర్లు గాను లో 400 రూపాయలు నిర్ణయించడం జరిగిందని ఈ సంవత్సరం నోటిఫికేషన్ లో ఒక పేపర్ కి దరఖాస్తు చేసుకుంటే వెయ్యి రెండు పేపర్లు కి దరఖాస్తు చేసుకుంటే రెండు వేల రూపాయలు చెల్లించాల్సి వస్తోందని అన్నారు. ఒకే సారి ఫీజు పెంచడం కారణంగా అభ్యర్థులు అనేక రకాలుగా ఆర్థిక సమస్యలతో గురి అవుతారని ప్రభుత్వం నిరుద్యోగుల పైన అప్లికేషన్ల పేరుతో వసూలు చేస్తున్నారన్నారు. ఇలాంటి వైఖరి సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాక ముందు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోకవడం ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం అని కాంగ్రెస్ ప్రభుత్వం పోటీ పరీక్షలకు ఎలాంటి అప్లికేషన్ ఫీజులు వసూలు చేయమని ఎన్నికలలో హామీ ఇచ్చి అప్లికేషన్ల ఫీజు పేరుతో భారీగా వసూలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజా ప్రభుత్వం అంటే ఇదేనా ఫీజుల పేరుతో నిరుద్యోగుల పైన బారం మోపడమేనానని ప్రశ్నించారు. ఫీజులపై ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. లేని పక్షంలో నిరుద్యోగుల పక్షాన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నాయకులు నవీన్,పోతర్ల వంశీ, గౌరు రాకేష్ , సూర రంజిత్, కందుకూరి విజయ్, కొడం వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నన్ను ఓడించేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కు

## బండి సంజయ్

**ప్రజాపక్షం/కరీంనగర్ :** పార్లమెంటు ఎన్నికల్లో ఏ సర్వే చూసినా కరీంనగర్‌లో బిజెపి భారీ మెజారిటీతో గెలుస్తుందని నివేదికలొస్తున్నాయని, దీంతో కంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కై తనను ఓడించేందుకు కుట్రలు చేస్తున్నాయని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ అన్నారు. స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటి పరిష్కారంలో గత బిఆర్ఎస్‌తో పాటు నేటి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. నరేంద్రమోదీ వర్సెస్ రాహుల్ గాంధీగా పార్లమెంటు ఎన్నికలు జరగబోతున్నాయని, ఇదే అంశాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలని కోరారు. మంగళవారం కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని మండలా ఇంచార్జిలతో బండి సంజయ్ కుమార్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్టీ రాష్ట్ర అధికార



ప్రతినిధి సిహెచ్.విఠల్, జిల్లా ఇంచార్జి మీసాల చంద్రయ్య, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట ఎన్నికల్లో బిజెపి భారీ మెజార్టీతో గెలిచే అవకాశముందన్నారు. పోలింగ్ నాటికి ప్రతి ఓటర్‌ను 7 సార్లు కలవాలన్నారు. పోలింగ్ ఏజెంట్ల నియామకంపై దృష్టిసారించాలన్నారు. కరీంనగర్‌లో సర్వే చేస్తే కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తలు సైతం ఈ సారి బిజెపి గెలవాలని కోరుకుంటోందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వమే ఉండాలని భావిస్తున్నారన్నారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో రోడ్ల నిర్మాణానికి అత్యధిక నిధులు తెచ్చింది తానేనన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఖజానా ఖాళీ అయ్యిందని, ఎన్నికల తర్వాత ఉద్యోగులకు జీతాలివ్వడమే గగనం కాబోతుందన్నారు. అప్పులకు వడ్డీ కట్టే పరిస్థితి లేదన్నారు. వీటితో పాటు ఎన్నికల హామీల అమలు పెద్ద ఎత్తున నిధులు అవసమరని, మోడీ ప్రభుత్వాన్ని గెలిపిస్తేనే అవసరమైన నిధులు రాబట్టుకునే అవకాశం ఉందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బూత్ కమిటీలను పటిష్టం చేయాలని, పన్నా ప్రముఖ్‌లను పూర్తిస్థాయిలో రంగంలో కి దించాలన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను ప్రస్తావించాలని కోరారు. పొన్నం కెటిఆర్ ఒక్కటేనన్నారు. బండి సంజయ్‌ను ఓ డించడానికి ఇద్ద రూ కలిసి కుట్రలు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించాలన్నారు.

### వెంకటేశ్వర స్వామి కల్యాణంలో
## బండి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/గంగాధర :** కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండలంలో గల గర్శకుర్తి గ్రామంలో జరుగుతున్న వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పెరక శ్రావణ్ కుమార్, జిల్లా కోశాధికారి వైద రామానుజం, మండల అధ్యక్షుడు కోల అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర కిసాన్ మోర్చా జిల్లా కా ర్యవర్గ సభ్యుడు సుద్దాల రవీందర్ రెడ్డి, ఓబి సి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు మిట్ట మ ధు, మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గుండెల్లి మల్లేశం, పర్శరాములు, చిందం ఆంజనేయులు, జాతరకొండ మహేష్, తదితరులు కార్యకర్తలున్నారు.

## నిరుపేద వివాహానికి పుస్తె మట్టెలు



**ప్రజాపక్షం/పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని వెంగళాయిపేట గ్రామానికి చెందిన నిరుపేదలైె క్రీశే ఆత్మకూరి స్వామి పద్మ దంపతుల కుమార్తె అంకిత వివాహం సందర్భంగా నామాపూర్ గ్రామ మాజీ ఎంపిటిసి కొమురెల్లి ఆనందం ప్రసూనలు పుస్తెలు, మట్టెలు, బట్టలను వారి కుమారు కొమురవెల్లి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. అంకిత తండ్రి ఇటీవలే మరణించారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి తోట మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజేశ్వర్‌రావు,తదితరులున్నారు.

## అప్పటి ఎంఆర్ఒతో సహా నలుగురిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** నకిలీ పత్రాలు సృష్టించి అక్రమంగా భూమిని ఆక్రమంచినందుకు అప్పటి ఎంఆతో సహా నలుగురిపై కేసు నమోదు చేసిన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఈ కేసులో ఏ 1 గా ఉన్న చింతకుంట మాజీ సర్పంచ్, ప్రస్తుత కొత్తపల్లి జెడ్‌పిటిసి భర్త పిట్టల రవీందర్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళితే పామ్‌రాజ్ దేవి దాస్‌రావు హైదరాబాద్ మాదాపూర్‌లో నివాసముంటున్నారు. వారి తండ్రి పామ్‌రాజ్ గోవిందారావుకు 1954లో కాస్రా పహాణి ద్వారా చింతకుంట గ్రామ శివారు సర్వే నెంబర్ 106లో ఐదు ఎకరాల 08 గుంటల భూమి ఉండేదని, అట్టి భూమిలో అందరికీ అమ్ముకోగా 20 గుంటల భూమి మిగిలి ఉండేదని తెలిపాడు. ఈ 20గుంటల భూమి ధరణిలో తన తండ్రి పేరే ఉండేదని, పహాణీలో మాత్రం పేరు టాంపర్ అయి అక్రమంగా న్యాలమడుగు చిన్న వీరయ్య పేరు వచ్చేదని పేర్కొన్నారు. దీనిని గ్రహించిన అప్పటి సర్పంచ్ పిట్టల రవీందర్ కాజేయాలనే దుర్బుద్ధితో వీరయ్య పేరుగల మరో వ్యక్తి కుమారుడి రాజయ్య పేరుపై అప్పటి ఎంఆర్ఒ మోహన్ రెడ్డి ద్వారా కుమ్మక్కై తప్పుడు విరాసత్ ద్వారా ధ్రువ పత్రాలు చేయించారని, రాజయ్య నుంచి ముందుగానే నిర్ణయించుకున్న పథకం ప్రకారం గడ్డం ఆదిరెడ్డి పేరున 2009లో రిజిస్ట్రేషన్ చేయించారని, ఆది రెడ్డి నుంచి 2010లో పిట్టల రవీందర్ పేరి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. అట్టి



భూమి తనదేనని, ఈ తప్పుడు పత్రాలు అడ్డుపెట్టుకుని దౌర్జన్యంగా అక్రమంగా దున్నుతున్నాడని, అడ్డుగా వెళ్తే చంపేస్తానని బెదిరింపులకు గురిచేస్తున్నాడని బాధితుడు పామ్‌రాజ్ దేవి దాస్ రావు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్స్‌పెక్టర్ ప్రదీప్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. విచారణలో బాధితులు తెలిపిన వివరాలు నిజమేనని నిరూపణ అయినందున నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి దుర్బుద్ధితో భూమిని కాజేయాలని ప్రయత్నించిన, సహకరించిన అప్పటి ఎంఆర్ఒతో సహా నలుగురిపై కేసులు నమోదు చేసారు. పిట్టల రవీందర్, గడ్డం ఆదిరెడ్డి, న్యాలమడుగు రాజయ్య, ఎంఆర్ఒ మోహన్‌రెడ్డిలపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు కాగా ప్రస్తుత కొత్తపల్లి జడ్పిటిసి భర్త పిట్టల రవీందర్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా నిందితుడికి 14 రోజుల రిమాండు విధించి జైలుకు తరలించారు.

## అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములపై పోరాటం

### కాంగ్రెస్ ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే దళితులను మోసం చేస్తూ వచ్చిందని, తద్వారా దళితుల అస్తిత్వం ప్రశ్నార్థకంగా మారిందని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి నినాదంతో గతంలో అధికారం చేజిక్కించుకున్న కెసిఆర్ దళితులను మోసం చేసి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దళితులకు కేటాయించిన అసైన్డ్ భూములలో పల్లెవనాలు స్మశాన వాటికలు నిర్మించడమే కాకుండా ధరణి పేరుతో దళితులకు చెందిన వందల ఎకరాల అసైన్డ్ భూములను పెత్తందారుల పేరు మీద చట్ట విరుద్ధంగా మార్పిడి చేశారని ఆయన పేర్కొన్నారు. అసైన్డ్ భూముల చట్టం ప్రకారం దళితులకు కేటాయించిన అసైన్డ్ భూములను ఎవరికీ అమ్మరాదని, ఎవరూ కొనరాదని, ఒకవేళ అమ్మినా అది చెల్లదని చట్టం చెబుతున్నా కరీంనగర్ చుట్టుపక్కల గ్రామాల్లోని విలువైన దళితుల అసైన్డ్ భూములను కాలేజీల పేరిట, గ్రానైట్ క్వారీల పేరిట రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై రిజిస్ట్రేషన్‌లు చేశారన్నారు. ఫలితంగా దళితులు తీవ్రస్థాయిలో నష్టపోయారని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం చొరవ చూపించి జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో అసైన్డ్ భూములకు ఒక కమిటీని వేసి అన్యాక్రాంతమైన దళితుల అసైన్డ్ భూములను గుర్తించాలని, దీనిలో భాగస్వాములైన అధికారులను వెంటనే విధుల నుంచి తొలగించాలని , అదే విధంగా పెత్తందారుల చేతుల్లో ఉన్న భూములను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అర్హులైన దళితులకు కేటాయించాలని కోరారు. ఇప్పటికే దళితుల అసైన్డ్ భూములకు సంబంధించిన వివరాలతో సమగ్ర నివేదిక తయారు చేస్తున్నామని, త్వరలోనే మంత్రి పొన్నం ప్రభాకర్‌కు నివేదిక సమర్పించి వారి సహకారంతో దళితులకు న్యాయం తప్పనిసరిగా చేస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ వచ్చింది.. కరువు తెచ్చింది

### మాజీ ఎంఎల్ఎ సుంకె రవిశంకర్



**ప్రజాపక్షం/గంగాధర :** కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని మల్లాపూర్ గ్రామంలో చొప్పదండి మాజీ ఎంఎల్ఎ సుంకె రవిశంకర్ మంగళవారం స్థానిక రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్లు వరద కాలువ నిండుకుండలా 365 రోజులు జీవనదిలా పారిందన్నారు. కొన్ని వేల ఎకరాలు సాగులోకి వచ్చేవన్నారు. మళ్లీ కాంగ్రెస్ వచ్చి కష్టాలను కరువును తెచ్చిందని దుయ్యబట్టారు. గత పదేళ్ల కింద కాంగ్రెస్ పాలనలో వరద కాలువలో చుక్కనీరు లేని పరిస్థితిని తిరిగి అధికారంలోకి వచ్చి పునరావృతం చేసిందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న పంట పొలాలకు సాగునీరు అందించకుండా ఈ ప్రభుత్వం రైతుల కళ్లల్లో కన్నీరును చూస్తున్నారని మండిపడ్డారు. మల్లాపూర్ గ్రామానికి చెందిన ఆకుల రాజయ్య అనే రైతు తనకున్న 4 ఎకరాల భూమిలో వరి పొలం వేసుకోగా నీరందక పంట మొత్తం ఎండిపోవడంతో దాదాపు ఒక లక్ష రూపాయల నష్టం వాటిల్లిందన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## ఆర్ఎంపి, పిఎంపి రాష్ట్ర అధ్యక్షుడు సమ్మయ్యకి ఘన సన్మానం



**ప్రజాపక్షం / హుజురాబాద్ :** ఆర్ఎంపి, పిఎంపిలు రాష్ట్ర అధ్యక్షుడు కూచన సమ్మయ్య మొదటిసారిగా రాష్ట్ర అధ్యక్షులు హోదాలో మొదటిసారిగా హుజురాబాద్ వచ్చిన సందర్భంగా హుజురాబాద్ ఆర్ఎంపి పిఎంపి మండల అధ్యక్షుడు పంజాల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అధ్యక్షున్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ గత 30 నుంచి 40 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు 24 గంటలు వైద్యం అందిస్తూ సేవ చేస్తున్న గొప్ప మానవతా వాదులని రాష్ట్ర ఆర్ఎంపి, పిఎంపిల అధ్యక్షులు కూచన సమ్మయ్య అన్నారు. అందరూ ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అందరికి ఐడి కార్డులు అందజేయనున్నామని తెలిపారు. త్వరలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గ్రామీణ వైద్యుల సమావేశం నిర్వహించనున్నామన్నారు. దీనికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా రానున్నట్లు తెలిపారు. ఆర్ఎంపి, పిఎంపిలు డాక్టర్ అని సంభోదించుకోవద్దన్నారు. బోర్డులు, క్లినిక్‌లు ఏర్పాటు చేయద్దన్నారు. ప్రథమ చికిత్స మాత్రమే చేయాలన్నారు. పేషెంట్ లని ప్రభుత్వ హాస్పిటల్ కి మాత్రమే రిఫర్ చేయాలని సూచించారు. క్వాలిఫైడ్ వైద్యులను గౌరవించాలని కోరారు. కార్యక్రమంలో సెక్రటరీ సొల్లు మహేందర్, సంఘం నాయకులు మాధవ రెడ్డి, కూచన తిరుపతి, శ్రీనివాస్, సదానందం, దేవేందర్, మహేష్, రమేష్, భాస్కర్, నాగరాజు ప్రభాకర్, రాజు, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఉప గవర్నర్‌గా మేర భద్రేశం

**ప్రజాపక్షం/చొప్పదండి:** లయన్స్ క్లబ్ కరీంనగర్ జిల్లా 320 జి 2024–25 సంవత్సరానికి రెండవ ఉప గవర్నర్ పదవికి




చొప్పదండి లయన్స్‌క్లబ్ సభ్యుడు, జిల్లా అదనపు కార్యదర్శి లయన్ మేర భద్రేశం మంగళవారం జరిగిన ఎన్నికల్లో గెలుపొందారు. ఈ సందర్భంగా భద్రేశంను చొప్పదండి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మహేశుని మల్లేశం, సెక్రటరీ దూస రాము, కోశాధికారి మామిడి రాజేష్, సభ్యులు అభినందించారు. క్యాబినెట్ సభ్యులు కొల్లూరి ఆనందం, డిస్ట్రిక్ కో ఆర్డినేటర్లు వల్లాల క్రిష్ణహరి, పెద్ది లక్ష్మి కాంత, తాటికొండ శ్రీనివాస్, కొల్లూరి జితేందర్, చింతల రవి, లక్ష్మయ్య, సుధాకర్, నరేష్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** పట్టణంలో 1వ వార్డు బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొట్టాల రవి తదితరులు రాజీనామా చేసి పట్టణంలో మంగళవారం కోరుట్లనియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సమక్షంలో వార్డు ప్రజలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగారావు ఆయన మాట్లాడుతూ



కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఘన విజయంతో గెలిపించుకోవాలని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, కౌన్సిలర్ యమ రాజయ్య, రాజేశ్వర్‌గౌడ్, ఎర్రోళ్ల హనుమాండ్లు, పట్టణ యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, కంబ సురేష్, పూదరి నర్సగౌడ్, పుల్లూరి వెంకటేష్, కొంద్ర అరుణ్ తదితరులు పాల్గొన్నారు